# కాంగ్రెస్‌కు ఓటేస్తే రాష్ట్రంలో అంధకారమే

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జోగినపల్లి రవీందర్‌రావు
- బోయినపల్లి, దుండ్రపల్లిలో ఇంటింటి ప్రచారం



బోయినపల్లిలో ప్రచారం చేస్తున్న జోగినపల్లి రవీందర్‌రావు, ప్రేమ్‌సాగర్‌రావు

బోయినపల్లి, అక్టోబర్ 30: కాంగ్రెస్‌కు ఓటేస్తే రాష్ట్రం మళ్లీ అంధకారంలోకి వెళ్లడం ఖాయమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జోగినపలి రవీందర్‌రావు పేర్కొన్నారు. సోమవారం బోయినపల్లి, దుండ్రపల్లిలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ నాయకులు అమలు కాని హామీలతో ప్రచారానికి వస్తున్నారన్నారు. ప్రజలు వారి మాటలను నమ్మి మోసపోద్దని సూచించారు. చొప్పదండి ఎమ్మెల్యేగా మరోసారి సుంకె రవిశంకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించి, కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంతిని చేయాలని కోరారు. ఇక్కడ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జోగినపల్లి ప్రేమ్‌సాగర్‌రావు, ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ముదుగంటి సురేందర్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చెన్నాడి అమిత్‌కుమార్, ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, మండల నాయకుడు కత్తెరపాక కొండయ్య, రైతు బంధ సమితి కన్వీనర్ కొనుకటి లచ్చిరెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్, ఏఎంసీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య, సర్పంచులు ఇల్లందుల శంకర్, బూర్గుల నందయ్య, కన్నం మధు, చిందం రమేశ్, నరేశ్, ఎంపీటీసీ అక్కెనపల్లి ఉపేందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్బీ ఎస్ జిల్లా సభ్యుడికి ఎమ్మెల్యే పరామర్శ



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

రామడుగు, అక్టోబర్ 30 : రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు వీర్ల సంజీవరావు మాతృమూర్తి సత్తమ్మ సోమవారం మృతి చెందగా, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వీర్ల వేంకటేశ్వరరావుతో కలిసి పరామర్శించారు. సంజీవరావును ఓదార్చి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఇక్కడ మాజీ సర్పంచ్ వీర్ల రవీందర్‌రావు, గోపాల్‌రావుపేట ఏఎంసీ చైర్మన్ మామిడి తిరుపతి, మాజీ ఎంపీపీ తౌటు మురళి, ఆర్బీఎస్ గ్రామ కోఆర్డినేటర్ పెరుమాండ్ల శ్రీనివాస్ ఉన్నారు.

## నేడు ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం

చొప్పదండి, అక్టోబర్ 30: చొప్పదండి మండలంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకెరవిశంకర్ మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు పార్టీ మండలాధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వెదురుగట్ట, భూపాలపట్నం, కొలిమికుంట, చాకుంట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం అనంతరం చొప్పదండిలో పార్టీ కార్యాలయం ప్రారంభిస్తారని పేర్కొన్నారు. పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## కరాటేలో ప్రణీత ప్రతిభ




ప్రణీతను అభినందిస్తున్న ఎస్ఐ తోట తిరుపతి

రామడుగు, అక్టోబర్ 30 : మండలంలోని గోపాల్‌రావుపేట అక్షర హైస్కూల్ విద్యార్థి బండారి ప్రణీత ఈ నెల 29న గోదావరిఖనిలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉమ్మడి జిల్లాస్థాయి కరాటే సెలెక్షన్ 68వ విభాగంలో ప్రథమస్థానంలో నిలిచింది. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికకాగా సోమవారం ప్రణీతకు ఎస్ఐ తోట తిరుపతి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అక్షర హైస్కూల్ కరస్పాండెంట్ మినుకుల మునీందర్, కరాటే మాస్టర్ సుంకె రాజు తదితరులు ఉన్నారు.

## ఆలయానికి విరాళం

కొడిమ్యాల, అక్టోబర్ 30 : మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి కోరుట్లకు చెందిన టీటీడీ ధర్మప్రచార పరిషత్ జగిత్యాల జిల్లా కన్వీనర్ మంచాల జగన్ –రోహిణి దంపతులు రూ.25,116 విరాళంగా ఆలయ పూజారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి నాగరాజు రమేశ్ వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు తదితరులున్నారు.

## వైశ్య సేవా కేంద్రం అధ్యక్షుడిగా సురేశ్

తెలంగాణచౌక్, అక్టోబర్ 30: కరీంనగర్ వైశ్య సేవా కేంద్రం అధ్యక్షుడిగా చిదుర సురేశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నగరంలోని గాంధీ రోడ్డులో గల వైశ్య భవన్‌లో ఎన్నికలు నిర్వహించి అధ్యక్షుడితో పాటు ఐదు కేటగిరీల్లో 20 మంది డైరెక్టర్లను ఎన్నుకున్నారు. డైరెక్టర్లతో నూతన కమిటీ ఏర్పాటు చేస్తామని అధ్యక్షుడు తెలిపారు. నూతన అధ్యక్షుడు చిదుర సురేశ్, డైరెక్టర్లను వైశ్య నాయకులు అభినందించారు.

# సుంకెను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించండి

మల్యాల, అక్టోబర్ 30 : రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మద్దతునిచ్చి చొప్పదండి ఎమ్మెల్యేగా రెండోసారి సుంకె రవిశంకర్‌ను గెలిపించాలని సుంకె రవిశంకర్ సతీమణి దీవెన ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం కొండగట్టు దిగువన గౌడ కులస్తులతో మాట్లాడారు. కార్యక్రమంలో గౌడ సంఘం ప్రతినిధులు మల్లేశంగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, సభ్యులు ఉన్నారు.



మల్యాల: కొండగట్టు గౌడసంఘంలో ఓట్లను అభ్యర్థిస్తున్న సుంకె దీవెన

### భారీ మెజార్టీతో గెలిపించాలి

కొడిమ్యాల, అక్టోబర్ 30 : చొప్పదండి ఎమ్మెల్యేగా మరోసారి సుంకె రవిశంకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు, సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజనర్సింగరావు పిలుపునిచ్చారు. సోమవారం తిర్మలాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని అభ్యర్థించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగుల పద్మ–మల్లేశం, ఎంపీటీసీ బసవేని మహేశ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పులి వెంకటేశంగౌడ్, గ్రామాధ్యక్షుడు చెట్‌పల్లి హరేందర్ ఉన్నారు.

# చిట్‌ఫండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం




అన్నదానం చేస్తున్న రిజిస్టర్డ్ చిట్‌ఫండ్ వెల్ఫేర్ సభ్యులు

విద్యానగర్, అక్టోబర్ 30: అంతర్జాతీయ పొదుపు దినోత్సవం సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా రిజిస్టర్డ్ చిట్‌ఫండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం కరీంనగర్ బస్టాండ్ అవుట్‌గేట్ ఎదురుగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా రిజిస్ట్రార్ ప్రవీణ్ కుమార్, సబ్ రిజిస్ట్రార్ ఎండీ తాజుద్దీన్ హాజరై పొదుపు గురించి అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం జ్యూట్ బ్యాగులు పంపిణి చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి, జాయింట్ సెక్రటరీ నర్సింగరావు, గౌరవాధ్యక్షుడు రాజిరెడ్డి, సభ్యులు కొండా వేణుమూర్తి, పెంట శ్రీనివాస్, చీటి సత్యనారాయణ రావు, ఎల్లంకి రంజిత్‌కుమార్, కోమల్‌రెడ్డి, అనంతరెడ్డి పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలు సాధించాలి..



మాట్లాడుతున్న మానేరు విద్యా సంస్థల డైరెక్టర్ కడారి సునీతారెడ్డి

కొత్తపల్లి, అక్టోబర్ 30 : రాష్ట్రస్థాయిలో జరిగే అన్ని క్రీడల్లో ఉమ్మడి జిల్లా క్రీడాకారులు సత్తా చాటి పతకాల పంట పండించి జిల్లా కీర్తిని చాటాలని మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతాఅనంతరెడ్డి సూచించారు. జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అండర్ –14 బాలబాలికల జూడో పోటీలు కరీంనగర్‌లోని మానేరు పాఠశాలలో జరిగాయి. ఈ పోటీలను రాష్ట్ర జూడో సంఘం ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్‌రెడ్డితో కలిసి ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో జూడో పోటీలకు మానేరు విద్యాసంస్థలు వేదికలని తెలిపారు. జూడో సంఘం రాష్ట్ర కార్యదర్శి జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ జూడో క్రీడకు కరీంనగర్ పెట్టింది పేరన్నారు. ఎస్జీఎఫ్ఐ కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ జూడో పోటీలకు కరీంనగర్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల నుంచి 150 మంది బాలబాలికలు హాజరైనట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లా పోటీల్లో రాణించిన క్రీడాకారులను నవంబర్ 1 నుంచి 3 వరకు హన్మకొండలో జరిగే 67వ రాష్ట్రస్థాయి జూడో పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఇక్కడ కరీంనగర్ అర్బన్ ఎస్జీఎఫ్ఐ కార్యదర్శి అంతటి శంకరయ్య, పెద్దపల్లి జిల్లా జూడో సంఘం కార్యదర్శి సిలివేరి మహేందర్, పీడీ, పీఈటీలు రాజ్ కుమార్, ఎల్వీ రమణ, హన్మంతు, జ్యోతి, జిట్టబోయిన శ్రీనివాస్, సత్యనారాయణ, ప్రాంతీయ క్రీడా పాఠశాల జూడో కోచ్ సాయిరాం యాదవ్, సుధాకర్, శ్రీధర్ కుమార్, క్రీడాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు



తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేస్తున్న ఎక్సైజ్ పోలీసులు

రాంనగర్, అక్టోబర్ 30: అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కరీంనగర్ అర్బన్ స్టేషన్ పరిధిలో షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి ఇప్పటివరకు 42 కేసులు నమోదు చేసి 11 మందిని అరెస్ట్ చేసినట్లు ఎక్సైజ్ అర్బన్ ఇన్‌స్పెక్టర్ తాతాజీ తెలిపారు. ఇప్పటి వరకు రూ.66,385 విలువైన 60.35 లీటర్ల అక్రమ మద్యం స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ముందస్తుగా 12 మందిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు పేర్కొన్నారు. సమయపాలన పాటించని నాలుగు మద్యం దుకాణాలు, బార్లపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. అక్రమ మద్యం, గంజాయికి సంబంధించిన సమాచారాన్ని 8712658808 సెల్ నంబర్ కు తెలియజేయాలని కోరారు.

## ఆరోగ్య కార్యక్రమాల అమలుపై సమావేశం



మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో డాక్టర్ లలితాదేవి

విద్యానగర్, అక్టోబర్ 30: జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలుకు సంబంధించిన రిజిస్టర్ల నిర్వహణ, ఆయుష్మాన్ పోర్టల్‌లో నమోదు గురించి సోమవారం సిబ్బందికి జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డాక్టర్ లలితాదేవి శిక్షణ ఇచ్చారు. ప్రతి శనివారం తమ పరిధిలోని గ్రామాలకు నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్, కుటుంబ నియంత్రణ పద్ధతులపై వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ సుజాత, డీఐవో డాక్టర్ సాజిదా, ప్రోగ్రాం ఆఫీసర్ జువేరియా, డాక్టర్ చందు, రవీందర్, సిబ్బంది పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ

చొప్పదండి, అక్టోబర్ 30: మండలంలోని ఆర్నకొండ శివారులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద సీఐ రవీందర్ సోమవారం వాహనాలను తనిఖీ చేశారు. వాహనాల పత్రాలను పరిశీలించడంతో పాటు వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎన్నికల నిబంధనల ప్రకారం తమ వెంట నగదును రూ.50వేల కన్నా ఎక్కువ తీసుకెళ్లకూడదని, అక్రమంగా మద్యం తరలించకూడదని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పండ్లు పంపిణీ

కలెక్టరేట్, అక్టోబర్ 30 : నగరంలోని ప్రభుత్వ వృద్ధుల, దివ్యాంగుల వసతి గృహంలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్ సోమవారం పండ్లు పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలోని స్వధార్ హోంను పరిశీలించి, సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేశ్ తదితరులు పాల్గొన్నారు.